epaper.samayamdaily.net
APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జిలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 | సంచిక : 212 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 11 ఏప్రిల్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

## సర్కారు బడుల్లోనూ ప్రీ ప్రైమరీ

- నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు
- ప్రభుత్వ నిర్ణయం

సమయం న్యూస్, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక (ప్రీ ప్రైమరీ) తరగతులు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారని, దానివల్ల

తరువాయి 2లో





## నా బ్రాండ్ యంగ్ ఇండియా..

- విద్య, ఉద్యోగావకాశాలే లక్ష్యం
- సర్కారు ఆధ్వర్యంలో ప్రీ స్కూళ్లు పెడతాం
- పిల్లలకు ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం
- పేదలకు మంచి విద్య అందించేందుకే ఈ ఆలోచన
- పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

2లో

## అడ్డంకులు తొలగించి... వేగం పెంచండి!

- రాష్ట్రంలో జాతీయ రహదారులపై ఎన్‌హెచ్‌ఏఐకి కేంద్రం ఆదేశం
- ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం పనుల బిడ్‌లపై త్వరలో నిర్ణయం

సమయం న్యూస్, హైదరాబాద్: రాష్ట్రంలోని పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులు ఎదుర్కొంటున్న అడ్డంకులను తొలగించి, పనుల్లో వేగం పెంచడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా

తరువాయి 2లో




## వై.ఎస్.భారతిపై అసభ్య వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ అరెస్టు

- తక్షణమే తెదేపా నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు
- ఆఘమేఘాలపై అరెస్టు చేసిన పోలీసులు
- నిందితుణ్ని తమకు అప్పగించాలంటూ గోరంట్ల మాధవ్ రభస
- పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు ఆయనపై కేసు..

సమయం న్యూస్, అమరావతి: వైకాపా అధినేత, మాజీ సీఎం జగన్ సతీమణి వై.ఎస్.భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌కుమార్‌ను గుంటూరు జిల్లా

తరువాయి 2లో






## అంబర్‌పేట పీటీసీలో ఎన్‌డీఆర్‌ఎఫ్ కేంద్రం

- *150 మంది సిబ్బందికి తాత్కాలిక వసతి*
- ప్రభుత్వం ఉత్తర్వులు

సమయం న్యూస్, హైదరాబాద్: జాతీయ విపత్తు నిర్వహణ కేంద్రం (ఎన్‌డీఆర్‌ఎఫ్) తాత్కాలిక కేంద్రం త్వరలో హైదరాబాద్‌లో కొలువుదీరనుంది. 150 మంది రెస్క్యూ సిబ్బంది కోసం అంబర్‌పేట పోలీస్ శిక్షణ కళాశాల (పీటీసీ)లో వసతి సదుపాయం కల్పించాలని ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా గురువారం

తరువాయి 2లో

## పెట్టుబడులు రూ.31,617 కోట్లు.. ఉద్యోగాలు 32,633

- సంస్థల ప్రతిపాదనలకు ఎస్ఐపీబీ ఆమోదం
- విశాఖలో రూ.1,370 కోట్లతో టీసీఎస్ కేంద్రం
- పెట్టుబడులు ఎంత ప్రధానమో.. కార్యరూపం దాల్చడమూ అంతే ముఖ్యం
- సీఎం చంద్రబాబు నిర్దేశం

సమయం న్యూస్, అమరావతి : రాష్ట్రానికి మరో రూ.31,617 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. తద్వారా 32,633 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఆహారశుద్ధి, ఐటీ, ఇంధనం, ఐ అండ్ సీ రంగాల్లో 16 సంస్థలు పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాయి. వాటి పెట్టుబడుల ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో రూ.1,370 కోట్లతో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కేంద్రం ఏర్పాటు ప్రతిపాదననూ ఆమోదించింది. దానిలో 12,000 మందికి ఉద్యోగాలు

తరువాయి 2లో



## న్యూయార్క్‌లో హెలికాప్టర్ కూలి ఆరుగురి మృతి

న్యూయార్క్: న్యూయార్క్‌లో హెలికాప్టర్ కూలి ఆరుగురు మృతి చెందారు. హడ్సన్ నదిలో ఇది కూలిపోయిందని అధికారులు వెల్లడించారు. ఘటనా స్థలంలో బోట్ల సాయంతో అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. హెలికాప్టర్ తలకిందులుగా పూర్తిగా నీళ్లలో కూరుకుపోయిందని వెల్లడించారు. గాల్లో ఉండగానే హెలికాప్టర్‌లోని ఒక భాగం విరిగిపోయిందని అధికారులు పేర్కొన్నారు.





## భారత రాష్ట్రపతికి స్లొవేకియాలో గౌరవ డాక్టరేట్

- జాగ్వార్ కార్ల కర్మాగారం సందర్శన

2లో

## ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్‌ను సమర్థంగా తీర్చిదిద్దుతాం

- విపత్తు నిర్వహణ సంస్థతో కలిసి పనిచేయండి
- ఏపీఎస్ఏసీపై సమీక్షలో మంత్రి లోకేశ్

2లో



epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



# పెట్టుబడులు రూ.31,617 కోట్లు.. ఉద్యోగాలు 32,633

(మొదటిపేజీ తరువాయి)

లభించనున్నాయి. ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ రూ.4,200 కోట్లు, మా మహామాయ ఇండస్ట్రీస్ రూ.2,063 కోట్లు వంటి పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు 5 ఎస్ఐపీబీ సమావేశాలు జరగ్గా.. వాటిలో 57 సంస్థలకు సంబంధించిన రూ.4,71,379 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడులతో మొత్తం 4,17,188 ఉద్యోగాలు లభించనున్నాయి. వైకాపా అయిదేళ్ల పాలనలో కేవలం అయిదు ఎస్ఐపీబీ సమావేశాలు మాత్రమే జరగ్గా.. కూటమి అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 5 సమావేశాలు నిర్వహించడం విశేషం.

*** ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకు భూములు: లోకేశ్**

ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకు భూములు కేటాయించాలని సమావేశంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ముఖ్యమంత్రిని కోరారు. తక్కువ ధరకు భూములిస్తే మరిన్ని ఐటీ కంపెనీల్ని రాష్ట్రానికి ఆకర్షించే అవకాశం ఉంటుందన్నారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారు. లోకేశ్ సూచనకు తగ్గట్లు ఐటీ విధానాన్ని సవరించి తీసుకురావాలని సూచించారు.

*** ఉత్పత్తి ఎప్పుడు ప్రారంభిస్తారో స్పష్టంగా కనుక్కోండి**

రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంత ముఖ్యమో, అవి క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చడం అంతే ముఖ్యమని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అనుకున్న సమయానికి పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏ ప్రాజెక్టుకైనా అనుమతిచ్చేటప్పుడే.. ఆ సంస్థ ఏ తేదీన ఉత్పత్తి ప్రారంభిస్తుందన్న అంశంపై స్పష్టత తీసుకోవాలన్నారు. ఆ గడువుకు అనుగుణంగా దశలవారీగా ప్రాజెక్టులో పురోగతి ఉందో లేదో పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఎన్ని సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయి? ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయి? అన్న అంశాలతో తదుపరి ఎస్ఐపీబీ సమావేశం నాటికి నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఏ సంస్థ ఎవరెవరికి ఉద్యోగం ఇచ్చిందన్న వివరాలతో పోర్టల్ రూపొందించాలని స్పష్టం చేశారు.

## అడ్డంకులు తొలగించి... వేగం పెంచండి!

(మొదటిపేజీ తరువాయి)

శాఖకు కేంద్ర హోం శాఖ నుంచి ఆదేశాలు అందాయి. ప్రధానంగా ప్రాంతీయ వలయ రహదారి (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం పనులకు 2024 డిసెంబరులో టెండర్లు పిలిచినా వాటిని ఇప్పటి వరకు తెరవలేదు. బిడ్లను 2025 ఫిబ్రవరి 17న తెరవనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొనడం గమనార్హం. భూసేకరణ, కేంద్ర మంత్రిమండలి ఆమోదం వంటి సమస్యలతో టెండర్లను తెరిచే ప్రక్రియను తరచూ వాయిదా వేస్తున్నారు. తాజాగా మరో నెల పొడిగించారు. సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రిభువనగిరి జిల్లాలోని తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలోమీటర్ల పొడవున ఉత్తర భాగం పనులను రూ.7,104.06 కోట్ల అంచనాతో చేపట్టాలని ఎన్‌హెచ్ఏఐ నిర్ణయించింది. ఈ మార్గం వెంట ఎన్‌హెచ్ఏఐ మరోసారి ట్రాఫిక్ అధ్యయనాన్ని చేపడుతున్నట్లు సమాచారం. ఈ నివేదిక వచ్చిన తర్వాతే టెండర్లు తెరిచే అవకాశముంది. ఉత్తరభాగం పనులు మొదలయ్యాక దక్షిణభాగం పనులను ముందుకు తీసుకెళ్లేలా కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ పనులను సైతం ఎన్‌హెచ్ఏఐ చేపట్టే అవకాశాలున్నాయి. ఈ పనుల డీపీఆర్ రూపకల్పనకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కన్సల్టెన్సీ సంస్థను ఖరారు చేసింది. కేంద్రం మళ్లీ డీపీఆర్‌కు టెండర్లు పిలుస్తుందా... లేదంటే రాష్ట్రం ఇచ్చే నివేదికతోనే ముందుకు పోతుందా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. హైదరాబాద్‌మన్నెగూడ జాతీయ రహదారిని 45 కిలోమీటర్ల పొడవుతో రెండు వరుసల నుంచి నాలుగు వరుసలకు విస్తరిస్తున్నారు. భూనిర్వాసితులకు ప్రభుత్వం అవార్డు ప్రకటించింది. స్థానికంగా ఏర్పడుతున్న అడ్డంకుల కారణంగా పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటీవల అవాంతరాల పరిష్కారంపై దృష్టి సారించింది. హైదరాబాద్‌విజయవాడ రహదారిని ఆరు వరుసలకు విస్తరించే పనులకు సైతం త్వరలోనే అడుగులు పడనున్నాయి. ఆరు నెలలుగా ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. డీపీఆర్ అందగానే కేంద్రం టెండర్లకు వెళ్లే అవకాశముంది. హైదరాబాద్ శివారులోని దండుమల్కాపూర్ నుంచి విజయవాడ సమీపంలోని గొల్లపూడి వరకు మొత్తం 265 కిలోమీటర్ల మేర ఈ రహదారిని విస్తరించనున్నారు. ఇప్పటికే ఈ రహదారిలో 17 బ్లాక్‌స్పాట్‌లు (ప్రమాదకర ప్రదేశాలు) గుర్తించి రూ.325 కోట్లతో అవసరమైన చోట్ల వంతెనలు, ఇతర అభివృద్ధి పనులను చేపడుతున్నారు. ఖమ్మందేవరపల్లి నాలుగు వరుసల రహదారి, కర్నూలు (ఏపీ) రాయచూరు (జోగులాంబగద్వాల జిల్లా) జాతీయ రహదారుల పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయి. వీటిని గడువులోగా పూర్తి చేయాలని ఎన్‌హెచ్ఏఐ భావిస్తోంది.

## అంబర్‌పేట పీటీసీలో ఎన్‌డీఆర్ఎఫ్ కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర్వులు జారీ చేశారు. జూన్‌లోగా ఆ దిశగా ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టేందుకు ఉద్దేశించిన ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ విజయవాడ సమీపంలోని గన్నవరం కేంద్రంగా కార్యకలాపాలు సాగించేది. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో మణికొండలో ఉన్న షేక్‌పేట జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని అందుబాటులో ఉంచారు. అరకొర వసతుల మధ్య పరిమిత సంఖ్యలో మాత్రమే సిబ్బంది అక్కణ్నుంచి విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ హమీదుల్లానగర్‌లో ఎన్‌డీఆర్ఎఫ్ శిబిరం కోసం స్థలం కేటాయించారు. అందులో నిర్మాణాలు పూర్తయ్యేందుకు 34 ఏళ్లు పట్టే అవకాశముంది.

**సుదూరం నుంచి రాకపోకలతో జాప్యం**

తెలంగాణలో ఎప్పుడైనా రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టాల్సివచ్చినప్పుడు సుమారు 315 కిలోమీటర్ల దూరంలోని విజయవాడ బెటాలియన్ నుంచి రెస్క్యూ బృందాలు రావాల్సివస్తోంది. విపత్తుల సమయంలో గోల్డెన్ అవర్ (మొదటి గంట) కీలకం కావడం, వారు వచ్చేందుకు మూడు, నాలుగు గంటలకుపైగా సమయం పడుతుండటంతో కొన్నిసందర్భాల్లో అమూల్యమైన ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోంది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందం (ఎస్‌డీఆర్ఎఫ్)ను అందుబాటులోకి తెచ్చింది. ఈ విభాగానికి అవసరమైన శిక్షణ ఇవ్వడంతోపాటు ఎస్‌డీఆర్ఎఫ్‌తో కలిసి రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టేందుకు 150 మందితో కూడిన మూడు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు అవసరమని ఉన్నతాధికారులు గుర్తించారు. ఎస్ఎల్‌బీసీ దుర్ఘటనపై గత నెల 24న జరిగిన సమీక్ష సమావేశంలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది. మూడు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలకు జూన్‌లోగా తాత్కాలిక సదుపాయం కల్పించాలని ఆ సమావేశంలో తీర్మానించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం అంబర్‌పేట పీటీసీలో తాత్కాలిక వసతి కేంద్రం ఏర్పాటుకు ఎన్‌డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్ అంగీకరించారు.

## సర్కారు బడుల్లోనూ ప్రీ ప్రైమరీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. త్వరలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభిస్తామని, పిల్లలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి గురువారం ప్రకటించారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నరసింహారెడ్డి, టాస్ సంచాలకుడు శ్రీహరి తదితరులు సమావేశమై చర్చించారు.

**ఎన్ని పాఠశాలల్లో?**

రాష్ట్రంలో 18,133 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలున్నాయి. వాటిలో 50కి మించి విద్యార్థులున్న పాఠశాలలు 6 వేలు మాత్రమే. ఇక 10 మంది, 20 మంది పిల్లలున్నవి వేల సంఖ్యలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఎన్ని పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రవేశపెడతారో తెలియాల్సి ఉంది. మరోవైపు, దాదాపు 15 వేల అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లో నడుస్తున్నాయి. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రవేశపెడితే పాఠాలు బోధించేది అంగన్‌వాడీ టీచర్లా? లేక ప్రభుత్వ ఉపాధ్యాయులా? అనేది స్పష్టత రావాల్సి ఉంది. 202526 నుంచి మండలానికి ఒకట్రెండు పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెడతారని తెలుస్తోంది.

**విద్యార్థుల సంఖ్య పెరిగేనా?**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి కారణం ఆంగ్ల మాధ్యమం లేకపోవడమేనని ఉపాధ్యాయ సంఘాలు చెబుతుండటంతో 2022 23 నుంచి వాటిని ప్రారంభించారు. అయినా విద్యార్థుల సంఖ్య పెరగకపోగా, తగ్గుతూ వచ్చింది. పేరుకు తప్ప... ఆంగ్ల మాధ్యమంలో బోధన జరగకపోవడమే అందుకు కారణం. ఉపాధ్యాయ సంఘాలు మాత్రం పూర్వ ప్రాథమిక తరగతులు లేకపోవడం... తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించకపోవడం తదితర కారణాలను చూపుతున్నారు. విద్యా కమిషన్ సైతం ప్రీ ప్రైమరీ తరగతులను ప్రవేశపెట్టాలని ఇటీవల సూచించడంతో ప్రభుత్వం ఆ దిశగా నిర్ణయం తీసుకుంది. దీనివల్ల విద్యార్థుల సంఖ్య పెరుగుతుందా? అన్నది వేచిచూడాలి. ప్రస్తుతం రాష్ట్రంలో ఒక్కో తరగతికి సగటున 6 లక్షల మంది విద్యార్థులున్నారు. ఒకటో తరగతిలో 6 లక్షల మంది చదువుతుండగా... వారిలో 1.66 లక్షల మంది (27.66%) మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. 201617లో అత్యధికంగా 2.89 లక్షల మంది ఉన్నారు. కరోనా సంవత్సరం (202021)ని పక్కనబెడితే ఈ సంవత్సరంలోనే అతి తక్కువ మంది విద్యార్థులున్నారు.

## ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్‌ను సమర్థంగా తీర్చిదిద్దుతాం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్ఏసీ)ను సమర్థంగా తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. వరదలు, తుపానుల వంటి విపత్తుల్లో రియల్‌టైం డేటాను ప్రభుత్వానికి అందించి కీలకపాత్ర పోషించాలని, విపత్తు నిర్వహణ సంస్థతో కలిసి పనిచేయాలని ఏపీఎస్ఏసీ అధికారుల్ని ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఏపీఎస్ఏసీ విభాగంపై గురువారం ఆయన సమీక్షించారు. ప్రస్తుత ప్రాజెక్టులు, భవిష్యత్తులో చేపట్టబోయే వాటి గురించి అధికారులు లోకేశ్‌కు వివరించారు.

## వై.ఎస్.భారతిపై అసభ్య వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ అరెస్టు



(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఓ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో వై.ఎస్.భారతిని ఉద్దేశించి అతను చేసిన అసభ్య వ్యాఖ్యలను తెదేపా అధిష్ఠానం తీవ్రంగా పరిగణించింది. కిరణ్‌కుమార్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. ఆ వెంటనే మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో కిరణ్‌పై బెయిల్‌కు వీల్లేని కఠిన సెక్షన్ల కింద కేసు నమోదైంది. రంగంలోకిదిగిన పోలీసులు సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడఇబ్రహీంపట్నం మధ్యలో కిరణ్‌కుమార్ ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి గుంటూరు తరలించారు. శుక్రవారం ఉదయం న్యాయస్థానంలో హాజరుపరచనున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేస్తే ఏ పార్టీకి చెందిన వారైనా ఉపేక్షించేది లేదని, కఠినంగా వ్యవహరిస్తామని ప్రభుత్వం స్పష్టమైన సంకేతాలు పంపింది. జగన్ సతీమణి భారతి, కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కిరణ్ కుమార్ తెదేపా కార్యకర్త అయినప్పటికీ కూడా ఉపేక్షించలేదు. దాన్ని తీవ్రంగా పరిగణించి ఆఘమేఘాలపై చర్యలు చేపట్టింది. నిందితుడు కిరణ్‌కుమార్‌పై మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం (బీఎన్ఎస్ 79), వర్గాల మధ్య శత్రుత్వాన్ని ప్రేరేపించడం (బీఎన్ఎస్ 196(1)), అనుచిత వ్యాఖ్యలు (బీఎన్ఎస్ 353(1)), నేరపూరిత కుట్ర (బీఎన్ఎస్ 61 (2)), వ్యవస్థీకృత నేరం (బీఎన్ఎస్ 111(1)), ఐటీ చట్టంలోని సెక్షన్ 67 (ఏ) వంటి బెయిల్‌కు వీల్లేని సెక్షన్ల కింద కేసు పెట్టి అరెస్టు చేసింది. అరెస్ట్‌కు ముందు తాను చేసిన వ్యాఖ్యలపై విచారం వ్యక్తంచేస్తూ కిరణ్‌కుమార్ ఒక వీడియో విడుదల చేశారు. 'వైఎస్ భారతిగారు నన్ను క్షమించండి. మహిళలు అంటే నాకు గౌరవం ఉంది. నేను ఇంటర్వ్యూలో అసభ్యకరంగా మాట్లాడినందుకు మీ కాళ్లు పట్టుకుంటూ క్షమాపణలు కోరుతున్నా' అని ఆ వీడియోలో పేర్కొన్నారు.

## భారత రాష్ట్రపతికి స్లొవేకియాలో గౌరవ డాక్టరేట్

నిత్రా (స్లొవేకియా): ప్రజాసేవా రంగంలో విశిష్ట సేవలకుగానూ భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గురువారం స్లొవేకియాలోని 'కాన్‌స్టాంటిన్ ది ఫిలాసఫర్ యూనివర్సిటీ' నుంచి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. పాలన, సామాజిక న్యాయం, సమ్మిళిత వృద్ధి కోసం ఆమె అందిస్తున్న సేవలకు గుర్తింపుగా దీనిని ప్రదానం చేస్తున్నట్లు విశ్వవిద్యాలయం పేర్కొంది. విద్య, మహిళా సాధికారత, సాంస్కృతికభాషా వైవిధ్యాలను పరిరక్షించి ప్రోత్సహించడానికి ఆమె అవిరళ కృషి చేస్తున్నారని ప్రశంసించింది. ఈ సందర్భంగా ముర్ము మాట్లాడుతూ 140 కోట్ల మంది భారతీయుల తరఫున తాను దీనిని స్వీకరిస్తున్నానని చెప్పారు. అస్తిత్వాన్ని తీసుకురావడంలో, విజ్ఞాన సంరక్షణలో భాషకున్న శక్తి అపూర్వమని అన్నారు. వ్యక్తిగత సాధికారతకే కాకుండా దేశాభివృద్ధికి విద్య ఒక సాధనమని చెప్పారు.

# స్లాట్ విధానంలో చకచకా రిజిస్ట్రేషన్

- **తొలిరోజు 626 పూర్తి...**
- **పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన 22 కార్యాలయాల్లో సేవలు**
- **అరగంటలోనే ముగిసిన ప్రక్రియ**



హైదరాబాద్: స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేసిన స్లాట్ విధానంలో చాలా వేగంగా రిజిస్ట్రేషన్లు చేశారు. సాధారణంగా దస్తావేజుల రిజిస్ట్రేషన్‌కు గంటన్నర నుంచి మూడు గంటల వరకు సమయం తీసుకుంటుండగా కొత్త విధానంలో అర గంటలోపే రిజిస్ట్రేషన్ పూర్తయింది. కొన్ని చోట్ల పది నిమిషాల వ్యవధిలోనే పూర్తికావడం విశేషం. పైలట్ ప్రాజెక్టు కింద 22చోట్ల స్లాట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. తొలి రోజు గురువారం స్లాట్ ద్వారా 626 రిజిస్ట్రేషన్లు పూర్తయినట్లు రిజిస్ట్రేషన్ల శాఖ ప్రకటించింది.

**వెనక్కి పంపిన దాఖలాలు లేవ్...**

పైలట్ ప్రాజెక్టు అమలు చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గురువారం గంటల తరబడి వరుసలో వేచి ఉండే పరిస్థితి కనిపించలేదు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ చివరిదశకు వచ్చాక డాక్యుమెంట్లలో తప్పులు ఉన్నాయంటూ తిప్పి పంపిన దాఖలాలు లేవు. వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. వారు ప్రభుత్వం నిర్దేశించిన registration.telangana.gov.in వెబ్‌సైట్‌లో కావాల్సిన సమయానికి స్లాట్ నమోదు చేసుకున్నారు. ఆ సమయానికి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వెళ్లి ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. సాధారణ పద్ధతిలో... డాక్యుమెంట్లతో భూ కొనుగోలుదారులు వచ్చి రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులను సంప్రదించాల్సి ఉంటుంది. వారు అన్నీ పరిశీలించి పచ్చజెండా ఊపుతారు... లేదంటే కొన్ని సూచనలు చేస్తారు. ఆ తరువాతనే ఒక రోజు రిజిస్ట్రేషన్‌కు రావాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో దళారుల ప్రమేయం ఉంటోందని, కొన్ని కార్యాలయాల్లో సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని ప్రభుత్వం గుర్తించింది. వాటిని అరికట్టేందుకే స్లాట్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఒక సబ్ రిజిస్ట్రార్ పరిధిలో రోజుకు 48 స్లాట్ల్ మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఎక్కువ రిజిస్ట్రేషన్లు అయ్యేచోట సబ్ రిజిస్ట్రార్లను ఎక్కువ సంఖ్యలో అందుబాటులో ఉంచి స్లాట్ల సంఖ్యను పెంచారు.

**రెండు చోట్ల ఏఐతో రిజిస్ట్రేషన్లు**

రిజిస్ట్రేషన్ల శాఖలో సరికొత్తగా ఏఐ సాంకేతికతతో సరూర్‌నగర్, చంపాపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో లావాదేవీలు ప్రారంభమయ్యాయి. ఈ రెండు చోట్ల స్లాట్ నమోదు చేసుకున్న వినియోగదారులకు ఏఐ సాంకేతికతనే కార్యాలయాల కేటాయింపు జరిగింది. సరూర్‌నగర్‌లో 23 రిజిస్ట్రేషన్లు జరగగా వాటిలో 8 వరకు చంపాపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోనివి. చంపాపేటలో 15 జరగగా 3 సరూర్‌నగర్ ప్రాంతానివి ఉన్నాయి. కొత్త విధానంలో వేగంగా ప్రక్రియ పూర్తయిందని సరూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ శ్రీలత 'ఈనాడు'కు తెలిపారు.

**నిషేధిత భూములకు ఇక రిజిస్ట్రేషన్లు కావు**

స్లాట్ విధానంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను అమల్లోకి తెచ్చిన సర్కార్... ప్రభుత్వ భూములకు రిజిస్ట్రేషన్లు కాకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఆన్‌లైన్‌లో స్లాట్ నమోదు చేసుకునే సమయంలోనే సంబంధిత స్థలం నిషేధిత భూముల జాబితాలో (22 ఎ) ఉందా లేదా అనేది కంప్యూటర్ నెట్‌వర్క్ గుర్తిస్తుంది. ఒక వేళ పొరపాటున 22 ఎ జాబితాలో నమోదైన స్థలాలు ఉంటే రెవెన్యూ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) పొందిన తరువాతనే స్లాట్‌కు అవకాశం ఉంటుందని రిజిస్ట్రేషన్ల వర్గాలు వెల్లడించాయి.

**సిఫార్సులకు అడ్డుకట్ట: పొంగులేటి**

సేవల్లో జాప్యాన్ని నివారించేందుకు, సిఫార్సులు, దళారుల జోక్యానికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం స్లాట్ విధానాన్ని అమల్లోకి తెచ్చిందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ప్రారంభమైన స్లాట్ సేవలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు.



## అంబర్ పేట్ డివిజన్ న్యూ పటేల్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్విజయ్ కుమార్ గౌడ్

అంబర్ పేట,ఏప్రిల్ 10, సమయం న్యూస్: అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ లో పాదయాత్ర చేస్తూ బస్తి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి స్థానికంగా కచ్చ మోరి నాలా ప్రహరి గోడ పడిపోవడంతో సంబంధిత అధికారికి పిలిపించి వెంటనే కచ్చా మోరీనాలలో ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలని వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు సంబంధిత అధి కారి వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ ముది రాజ్,ధరం,మోహన్, బస్తీ నాయకులు పండరి,తదితరులు పాల్గొన్నారు



## వైభవంగా శ్రీ సీతారాముల రథోత్సవం

* **ఇందుప్రియాల్‌లో ఆధ్యాత్మిక శోభ**
* **రథోత్సవం దారి పొడవునా మహిళల మంగళహారతులు**

రాయపోల్, ఏప్రిల్ : దౌల్తాబాద్ మండలంఇందుప్రియాల్ గ్రామంలో జరుగుతున్నశ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా గురువారం స్వామివారు రథంపై ఊరేగారు. ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. యువకుల కేరింతలు .నృత్యాలు బాజా బాజంత్రిల మద్యం రాములోరి రథోత్సవం ముందుకు సాగడంతో దారి పోడవున యువకులు.గ్రామస్తులు.మహిళలు మంగళ హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.సీత సమేతుడైన శ్రీరామచంద్రమూర్తి విమాన రథంపై గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అంతకుముందు రథోత్సవం ముందు వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త అన్నారెడ్డి సుభాష్ రెడ్డి దంపతులు. విజయ రాజ్యంతొ పాటు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకుని రథోత్సవాన్ని లాగారు.గ్రామ పురవీధుల్లో రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడంతో భక్తి పరవస్యం పెంపొందించింది. రథోత్సవంలో పాల్గొన్న భక్తుల కోసం అన్నారెడ్డి సుభాష్ రెడ్డి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో రథోత్సవం విజయవంతం అయ్యింది.




## జెనోటిక్ లాబరేటరీస్ సేవలు అభినందనీయం

* **3.5 లక్షల రూపాయల ఎలక్ట్రానిక్, ఫర్నిచర్ అట వస్తువులు ప్రాథమిక పాఠశాలకు అందజేత**

శివంపేట్ ఏప్రిల్ 10 (సమయం న్యూస్) : మెదక్ జిల్లా శివంపేట మండలం ఉసిరిక పల్లి ప్రాథమిక పాఠశాలకు జెనోటిక్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ తుర్కపల్లి మేడ్చల్ వారు ఎలక్ట్రానిక్ ఎల్ఈడి టీవీ, ఫర్నిచర్ ఆట వస్తువులు సిఎస్ఆర్ నిధుల ద్వారా అందజేశారు. కంపెనీ హెచ్ఆర్ కే శ్రీనివాస్ రెడ్డి సిఎస్ అబ్దుల్ గఫార్, మధుసూదన్ రెడ్డి నరసింహారెడ్డి వారి సహకారంతో ఉసిరికపల్లి గ్రామ గుర్రం సురేందర్ రెడ్డి కంపెనీ వారిని సంప్రదించి వారి ఆధ్వర్యంలో ఈ పాఠశాలకు బహుకరింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ బుచ్య నాయక్, టీచర్ సాయిలత, బిఆర్ఎస్ శివంపేట్ మండల సీనియర్ నాయకులు కృష్ణారావు, జనార్ధన్ రెడ్డి కృష్ణ వేణు కుమార్ గోపాల్ కుందనపల్లి కృష్ణ కోటా కృష్ణ జయంత్ ప్రవీణ్ భాను ప్రశాంత్ గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు జెనోటిక్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను ముందస్తు బడి బాట కార్యక్రమంలో తెలిపిన ఉపాధ్యాయ సంఘనాయకులు

బోధన్ మండలం, 10 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ మండలం సంగం, అమీర్ అలీ నగర్, మినార్‌పల్లి ప్రభుత్వ పాఠశాలల తరపున ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘనాయకులు శంకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తెలిపారు. నూతన శిక్షణా విధానాలు, సాంకేతిక పద్ధతుల ద్వారా బోధన జరగడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతోందన్నారు. విద్యాబోధనను ఆధునికీకరించడం ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన భవిష్యత్ నిర్మాణం కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇలా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయితే విద్యా వ్యవస్థ ముడిగా బలపడుతుందని, దీని ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, అదే సమయంలో ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కావున ప్రతి తల్లి-తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, విజయ, వెంకట్ లక్ష్మి, స్రవంతి, సంధ్య, వసుంధర, సుజాత,




సుదర్శన్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు నరేందర్, యువత నాయకులు ఈశ్వర్, భాస్కర్, మన్సూర్ తదితరులు హాజరయ్యారు.

## హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా మారుతి మందిరంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

బోధన్, 10 ఏప్రిల్, సమయం న్యూస్ : చైత్ర మాస శుద్ధ పౌర్ణమి రోజున హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా బోధన్ పట్టణంలోని నర్సి రోడ్డు లోని మారుతి మందిరంలో దేవాదాయ ధర్మ శాఖ ఆదేశానుసారం గురువారం రోజున బ్రహ్మోత్సవాలు ప్రారంభించడం జరిగింది. ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 12వ తేదీ శనివారం వరకు, మూడు రోజుల వరకు కొనసాగుతాయని, అందులో భాగంగా మొదటి రోజు మహా కలశ స్థాపన, సర్వతో బ్రహ్మాది మండల దేవత మాత్రికా నవగ్రహ హనుమ దేవత పంచామృత మహా పూజ, చర విగ్రహ మండపారాధన చేయడం జరిగింది. దేవాలయ అధ్యక్షులు



గుండేడి శంకర్ హనుమదీక్షపరులు రాజశేఖర్ దంపతులచే ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహారాజ్ ఆధ్వర్యంలో గణపతి, నవగ్రహారాధన, స్వామివారికి పంచామృతాభిషేకము, మంత్ర పత్ర పుష్పాంజలి మంగళ నీరాజనాలు నైవేద్యాలు ఇత్యాది విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి నాయకం రాములు, అర్చకులు, పాలక ధర్మకర్త మండలి సభ్యులు కిరణ్, మాధప్ప, శంకర్, హనుమాన్ భక్తులు తదితర భక్తులు పాల్గొనడం జరిగింది. శనివారం రోజు ఉదయం నుండి ఆలయంలో స్వామివారికి విశేష పూజలు మంగళ నిరాజనాలు యజ్ఞ యాగాదులు, నిర్వహించడం జరుగుతుందని, భక్తుల కోసం అన్నప్రసాదవితరణ కూడా నిర్వహించడం జరుగుతుందని, కావున భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామివారి దివ్య ఆశీస్సులు తీసుకోవాలని ఆలయ కమిటీ అధ్యక్షులు తెలిపారు.

## సన్న బియ్యం పథకం విప్లవాత్మకం..

* **పేదల మనసులో స్థానం సంపాదించిన రాష్ట్ర ప్రభుత్వం**
* **పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం**
* **సన్నాల సాగుకు అత్యధిక ప్రోత్సాహం..**
* **పేదలంతా వినియోగించుకోవాలి..**
* **మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ**
* **సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో కలెక్టర్, ఎమ్మెల్యే భోజనం..**

కరీంనగర్ ఏప్రిల్ 10 సమయం న్యూస్ : దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం అమలు చేయడం విప్లవాత్మకమని మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో గురువారం సన్న బియ్యం లబ్దిదారుడు చలిగంటి గణేష్ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నంతో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని, ప్రజలంతా ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందించి తీరుతా మని, పేద ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి వినూత్నంగా ఆలోచన చేసి సన్నబియ్యం పథకాన్ని అమలు చేయడంతో పేద ప్రజల మనసును దోచుకున్నారని పేర్కొన్నారు. జిల్లా



కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం సన్నరకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, సన్నాలు ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. రైతులు సన్నాల సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నదని, అందులో భాగమే సన్న బియ్యం పంపిణీ పథకమని తెలిపారు. జిల్లా ప్రజలంతా సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సన్నబియ్యం లబ్ధిదారుడు చలిగంటి గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే, కలెక్టర్ కు తమ ఇంట్లో భోజనం వడ్డించడం వారితో పాటు భోజనం చేయడం చెప్పలేని ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ఇంతకుముందు ఆర్థికంగా ఉన్నవారు మాత్రమే తినే సన్నబియ్యం తమలాంటి పేదవారు తింటున్నారని తెలిపారు. ఇప్పుడు దుకాణాల్లో కొనుగోలు చేయకుండానే రేషన్ షాప్ ల ద్వారా ప్రభుత్వం సన్నబియ్యం అందించడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు చలిగంటి గణేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నూతన వస్త్రాలు అందించారు.

## వైద్య సహాయంలో మానవీయ కోణం

* **2వ విడుతలో 396 మందికి రూ.77.83 లక్షల సాయం**
* **మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి**

**కరీంనగర్ ఏప్రిల్ 10 సమయం న్యూస్ :** నిరుపేదలకు వైద్య సహాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మానవీయకోణంలో ఉదారతను చాటుతూ ఎక్కువ మందికి లబ్ధిచేకూర్చుతున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వివిధ వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు



వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులను ప్రభుత్వం విడుదల చేస్తోందని తెలిపారు. అంతే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మానకొండూర్ నియోజకవర్గానికి సీఎంఆర్ఎఫ్ కింద 12వ విడుతలో 77,83,700 రూపాయలు మంజూరైనట్టు ఆయన వివరించారు. అందులో భాగంగానే తిమ్మాపూర్ మండలానికి చెందిన 84 మందికి మంజూరైన 21,84,500 రూపాయల విలువ చేసే చెక్కులతోపాటు 87 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు చేస్తున్నట్టు వివరించారు. అలాగే మానకొండూర్ మండలంలో 109 మందికి 27, 51,000 రూపాయలు, శంకపట్నం మండలంలో 50 మందికి 11,56,500 రూపాయలు, గన్నేరువరం మండలంలో 40 మందికి 10,40,000 రూపాయలు, బెజ్జంకి మండలంలో 46 మందికి 14,14,500 రూపాయలు, ఇల్లంతకుంట మండలంలో 67 మందికి 17,32,000 మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, బుదారపు శ్రీనివాస్, ఎస్. కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేశ్, రెడ్డిగాని రాజు, కె.సంపత్, ఎలుక రాజు, తమ్మనవేణి రాములు యాదవ్, బానాల కరుణాకర్, ఎలుక శ్రీధర్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బోయిని లింగయ్య, బోయిని దివాకర్ , గోనెల మొండయ్య, బుర్ర అశోక్ తోపాటు రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# కాంగ్రెస్ కులరాజకీయం ప్రమాదం!

కులరహిత సమాజాం కావాలని ఎలుగెత్తుతున్న వారికి.. రాహుల్ లేదా కాంగ్రెస్ తీర్మానాలు చెంపపెట్టు లాంటివి. దేశంలో కులగణన అవసరమా లేదా అన్నది వీరు చెప్పాలి. ముఖ్యంగా లెఫ్ట్ పార్టీలు ఈ విషయంలో తమ అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడిరది. కులాలతో సమాజాన్ని చీల్చడం అవసరమా అన్నది తేల్చాలి. రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంక్ కోసం చేసే దుర్మార్గపు ఎత్తులను అందురూ ఓ కన్నేసి నిలదీయాలి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మరోమారు కులగణనకు ప్రాముఖ్యతను ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి అద్భుతం చేసిందని రాహుల్ అన్నారు. ఇలా దేశమంతా కుల గణన చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తెలంగాణలో చేశారు. ఏం సాధించారన్నదానికి సమాధానం లేదు. వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని రాహుల్ కన్నీరు ఒలకబోసారు. ముందుగా కాంగ్రెస్ నుంచే సంస్కరణలు రావాలి. తమ కుటుంబం నుంచి ముగ్గురు ఎంపిలు ఉన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకల్లో ఒకరుమాత్రమే ఎంపిలుగా ఉండి, మిగతా రెండి ఆదివాసీ లేదా దళితులకు కేటాయించి ఆదర్శం చాటాలి. అప్పుడే వారి మాటలకు అర్థం ఉంటుంది. కేవలం డమ్మీగా మల్లికార్జున ఖర్గేను కూర్చోబెడితే సరిపోదు. కులగణన, కటుంబ పాలన పోతే తప్ప ఈ దేశం బాగుడపదు. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కూడా స్థాయికి మించి విమర్శలు చేశారు. మతాల మధ్య బ్రిటిషర్లు చిచ్చు పెడితే దానిని కొనసాగించిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం చరిత్ర చూస్తే తెలుస్తుంది. మోడీ కులగణన వద్దనే అంటున్నారు. సమాజాన్ని చీల్చవద్దని అంటున్నారు. చీల్చాలని చూస్తున్న కాంగ్రెస్ మోడీని ఎలా విమర్శిస్తుందన్నది సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో కూడా బలం లేదు. కేవలం రాహుల్ మెప్పుకోసం సిఎం రేవంత్ తంటాలు పడుతున్నారు. కులగణనపై తెలంగాణలో విమర్శలు వచ్చాయి. అసమగ్రంగా ఉందని అన్నారు. ముస్లింలను బిసిల్లో చేర్చడంపై బిజెపి విమర్శిస్తోంది. దీనికి సమాధానం లేదు. దేశ యువత ఏకం కావాల్సిన సమయం వచ్చిందంటున్న వారు... కులాలతో విభజించిన తరవాత ఇక ఎలా ఏకమవుతారో కాంగ్రెస్ పెద్దలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల్లో ఐక్యత లేకుండా కులాల కుంపట్లు రాజేయడం ద్వారా రాజకీయ చలి కాచుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ ఉచ్చులో ప్రజలు పడకపోవడమే మంచిది. ఇప్పుడిప్పుడే విదేశాల్లో అవకాశాలతో అమెరికా,తదితరదేశాల్లో ఉద్యోగాలు పొందిన యువత, కులాల కుంపట్లకు దూరంగా ఉన్నారు. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అంటున్న రేవంత్ రెడ్డి..దేశాన్ని ఎవరు ఎప్పుడు ఎలా విభజించారో..దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో గుర్తిస్తే మంచింది. తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని అంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలబొప్పి కట్టిన విషయం మరచి పోయినట్లు ఉన్నారు. రాజకీయాల్లో హుందాగా మాట్లాడడం అవసరం అని గుర్తిస్తే మంచిది. ఇకపోతే కాంగ్రెస్ సమావేశం ప్రధానంగా కులగణన చుట్టే తిరిగింది. కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పి , ఆయన దేశంలో విభజనకు బీజం వేస్తున్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్న భాష్యం చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని వాపోయారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీయాలన్నారు. తరచూ అమెరికా వెళుతున్న రాహుల్ అక్కడకి వెళ్లి భారత్ నుంచి ఎంపిక చేసుకునే వారిని కులాల వారీగా ఎంచుకోవాలని చెబితే బాగుంటుంది. ఆయా కంపెనీలత సిఇవోలతో సమావేశాలు పెట్టి ఇలాంటి డిమాండ్ చేయాలి. అంతెందుకు వారసత్వ పార్టీకి నాయకుడుగా ఉన్న రాహుల్ తమ కుటుంబానికి ఉన్న మూడు ఎంపి సీట్లు త్యాగం చేసి పోరాడితే బాగుంటుంది. కానీ ఆ పని మాత్రం చేయరు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించు కునేందుకు మనమంతా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. నిజానికి రాజ్యాంగానికి వచ్చిన ప్రమాద మేమిటో చెప్పలేదు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నమ్మడానికి దేశ ప్రజలు సిద్దంగా లేరు. దేశంలో కాంగ్రెస్ ఏలుబడిలో మెజార్టీ హిందువులు ఎలా ఊచకోతకు గురయ్యారో మననం చేసుకోవాలి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ పాలనలో మతకల్లోలాల్లో ఎంతమంది అమాయకులు బలయ్యారో గుర్తు చేసుకోవాలి. 370 ఉక్కు చట్టంలో కాశ్మీర్‌లో మెజార్టీ హిందువుల ఊచకోత ఎలా జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించినంత మాత్రాన కాంగ్రెస్ అరాచకాలు దాచితే దాగే సత్యాలు కావు. ఆధునిక సమాజంలో ఎవరికి వారు తమ కులవృత్తులను వదిలేశారు. తమకోసం అవసరమైన వృత్తులను ఎంచుకున్నారు. అలా వారు ప్రపంచంతో కలసి నడుస్తున్నారు. కులాల కుంపట్లకు దూరంగా ఉండాలని దేశంకోరుకుంటుంటే రాహుల్ కులాల కుంపట్లు పెట్టి రాజకీయ లబ్దికోసం పోరాడుతున్నారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. దాంతో ఏం చేస్తారు. ఎస్సీ,ఎస్టీ, బిసిల్లో కొందరు ఇప్పుడు రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగారు. వారిని ఫలాన కులం అని చెప్పగలమా అన్నది ఆలోచన చేయాలి. దళితులను. ఆదివాసీలను వారి కులాల పేరుతో ఆధునిక సమాజానికి దూరం చేయరాదు. ప్రజల్లో ఐక్యతకు మాత్రమే మనమంతా పనిచేయాలని గుర్తిస్తే మంచిది.

# కల్యాణ లక్ష్మి చెక్కులను వెంటనే పంపిణీ చేయాలి

- లేనిపక్షంలో కేసీఆర్ ఫామ్ హౌస్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బిజెపి నాయకుల ధర్నా



గజ్వేల్, ఏప్రిల్10: గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 832 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటనే పంపిణీ చేయాలంటూ గురువారం బిజెపి నాయకులు ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గజ్వేల్ బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు అశోక్ గౌడ్ మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో అరగంట పాటు ఈ ధర్నా కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు కుమ్మక్కు రాజకీయాలతో ప్రజలను ఆందోళనలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గజ్వేల్ డివిజన్లో 832 కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పెండింగ్లో ఉన్నాయని వెంటనే వాటిని అర్హులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులు ఆరు నెలలుగా ఎదురుచూస్తున్నారని, చెక్కులు మాత్రం ఆర్డీవో కార్యాలయంలోనే మూలుగుతున్నాయని, కార్యాలయాల చుట్టూ లబ్ధిదారులు తిరుగుతున్న వారి పట్టించుకునే నాధుడు కరువయ్యారన్నారు. రాష్ట్రమంతటా చెక్కులు పంపిణీ అవుతుంటే గజ్వేల్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు మాత్రం ఎందుకు కావడం లేదని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలు కేసీఆర్ గారిని ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపితే గెలిపించిన ప్రజల మీదనే కక్ష సాధింపు చేస్తున్నారని, కెసిఆర్ తను సీఎంగా ఉండి ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ చేయాలని జీవో ఇచ్చిన కెసిఆర్ ఫామ్ హౌస్ మత్తులో పడి మర్చిపోయాడన్నారు. ఇప్పటికైనా వెంటనే ఫామ్ హౌస్ వీడి గజ్వేల్ కు వచ్చి పెండింగ్లో ఉన్న కల్యాణ లక్ష్మి షాది, ముబారక్ చెక్కులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలకు అందుబాటులో లేకుండా గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉంటున్న ఎర్రవల్లి ఫామ్ హౌస్ ను అలాగే ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ ను పెద్ద ఎత్తున కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులతో ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కుడిక్యాల రాములు, ఎలకంటి సురేష్, నత్తి శివ కుమార్, చెప్యాల వెంకట్ రెడ్డి, మన్నె శేఖర్,శ్రీనివాస్ రెడ్డి,పల్లె రమేష్‌యాదవ్, మాద్దురి నరసింహ ముదిరాజ్, నాగు ముదిరాజ్, పంజా బాలయ్య, నాయిని సందీప్ కుమార్,మంద వెంకట్,భాస్కర్ రెడ్డి, అర్కె యాదవ్,ప్రవీణ్ ,మైస విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ కి మాతృవియోగం

- గతంలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించిన షకిల్ తల్లి శగుప్త
- తల్లి మరణం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే షకీల్ దుబాయ్ నుండి హుటాహుటిన స్వస్థలం చేరిక
- శంషాబాద్ ఎయిర్పోర్ట్లో షకీల్ ను నిర్బంధించి పాస్పోర్ట్ సీజ్ చేసిన పోలీసులు
- బోధన్ లోని శక్కర్ నగర్ లో గల జామ మసీదులో ప్రార్ధనలంతరం శగుప్త అంత్యక్రియలు
- షకీల్ ను పరామర్శించిన పలువురు నేతలు
- తల్లి పార్ధివ దేహాన్నీ శోకసంద్రంతో ముద్దాడిన మాజీ ఎమ్మెల్యే షకీల్



బోధన్ పట్టణం, 10 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకిల్ అమీర్ మాతృమూర్తి విశ్రాంత ఉపాధ్యాయురాలు శగుప్త గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో ఆరోగ్యం క్షీణించడంతో గురువారం వేకువజామున తుదిశ్వాస విడిచారు. దీంతో షకీల్ ఇంట్లో ఒక్కసారిగా విషాదం ఆవరించింది. అంత్యక్రియలకై శగుప్త పార్థివ దేహాన్ని వారి స్వస్థలమైన బోధన్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ స్వగృహానికి తీసుకురావడం జరిగింది. తల్లి మరణ వార్త వినగానే కడచూపు కొరకై గత కొన్ని నెలలుగా దుబాయిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే షకిల్ హుటాహుటిన దుబాయ్ నుండి బయలుదేరి హైదరాబాద్ లో గల శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి చేరుకున్నారు. పోలీసులకు మాజీ ఎమ్మెల్యే తన తల్లి మరణంతో వస్తున్నాడన్న నమ్మదగ్గ విశ్వసనీయ సమాచారం మేరకు మాజీ ఎమ్మెల్యే వివిధ కేసులపై అరెస్ట్ వారెంట్ ఉండడంతో పోలీసులు వెంటనే షకీల్ నిర్భంధించి అదుపులోకి తీసుకొని పాస్పోర్ట్ ని సీజ్ చేశారు. నిబంధనల మేరకు తల్లి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు అనుమతి ఇచ్చారు. ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే తన బోధన్ పట్టణంలోని తన స్వస్థలానికి చేరుకున్నారు. తల్లి పార్థివ దేహాన్ని చూసి శోకసంద్రంతో ముద్దాడాడు. షకీల్ తల్లి శగుప్తా ఉపాధ్యాయురాలిగా ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు. నేడు ఆ ఉపాధ్యాయురాలు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో అప్పటి విద్యార్థులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనయ్యారు. శగుప్త కుటుంబీకులు కుమారుడు బోధన్ పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సోహెల్ ఆమేర్, కోడలు ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఆయేషా ఫాతిమా షకీల్ అమీర్, మనవళ్లు, మనుమరాలు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు దుఃఖాన్ని ఆపుకోలేక పోయారు. షకీల్ అమీర్ తల్లి మరణంతో తన నివాస ప్రాంగణమంతా జనసంద్రంతో కిక్కిరిసిపోయింది. బి.ఆర్.ఎస్ మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, ఆశన్న గారి జీవన్ రెడ్డి, బిగాల గుప్తా, బోధన్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ భర్త, మాజీ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, షకీల్ ఆమేర్ తల్లీ పార్థివ దేహాన్ని నివాళులర్పించి షకీల్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు కార్యకర్తలు కూడా షకీల్ తల్లి పార్దేవదేహానికి నివాళులు అర్పించి షకీల్ ను పరామర్శించడం జరిగింది. సాయంత్రం శక్కర్ నగర్ లోని జామ మసీదులో పవిత్ర ప్రార్థనలు నిర్వహించి షకీల్ తల్లి శగుప్త అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే షకీల్ కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## యుక్తధార పోర్టల్ లో ఉపాధి హామీ పనులను

# వాటర్ షెడ్ పద్ధతిలో గుర్తించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

సూర్యాపేట ఏప్రిల్10(సమయం న్యూస్) : యుక్తధార పోర్టల్ ద్వారా ఉపాధి హామీ పనులను వాటర్ షెడ్ పద్ధతిలో గుర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరం నందు 23 మండలాల ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ కు యుక్త ధార శిక్షణ తరగతులలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో వివధ పనులు వాటర్ షెడ్ పద్ధతి లో ఎత్తు పల్లాల నుండి దిగువపల్లం వరకు సంబంధించిన పనులను,వాటర్ షెడ్ కాన్సెప్ట్ లో భాగంగా యుక్తధార పోర్టల్ లో గుర్తించవలసిందిగా, ఉపాధి హామీలో వాటర్ షెడ్ పద్ధతి ప్రకారం గా ఎన్ ఆర్ ఎం హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ను గుర్తించవలసిందిగా చెప్పారు. అదే విధంగా ఇవే పనులను జిల్లాలో, మండలాలలో,గ్రామాలలో




అమలు చేసే విధముగా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



# వైభవంగా సీతారాముల రథోత్సవం

**జిన్నారం, ఏప్రిల్ 10 (సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మంగంపేట గ్రామంలో సీతారామచంద్ర స్వాముల రథోత్సవం గురువారం వైభవంగా జరిగింది. గ్రామస్తులతో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు రథోత్సవాన్ని కనులారా వీక్షించేందుకు భారీగా హాజరయ్యారు. రథోత్సవం పై సీతారా ములు గ్రామంలోని పురవీధుల్లో ఊరేగారు. భజన పాటలు, కోలాటాలతో రథోత్సవం శోభాయామానంగా జరి గింది. ఆలయ కమిటీ చైర్మన్ పంబాల గణేష్ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి. జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు కొలన్ బాల్ రెడ్డి, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్, గంగు రమేష్, రాజేష్, కొరివి ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, రమేష్, మోహన్, నరేందర్ గౌడ్, నక్క నాగరాజు, మన్నె రఘు తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నేతలను శాలువతో ఘనంగా సన్మానించారు.

# 65వ రోజు చేరిన రిలే నిరాహార దీక్షలు



గుమ్మడిదల, ఏప్రిల్ 10 (సమయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లిప్యార నగర్ గ్రామాల మధ్య ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా నల్లవల్లి, కొత్తపల్లి, గుమ్మడిదలలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. గురువారం నాటికి రిలే నిరాహార దీక్షలు 65వ రోజుకు చేరుకున్నాయి. గుమ్మడిదలలో చేపట్టిన నిరసన దీక్షలో బొంతపల్లి లోని శ్యామ్ పిస్టింగ్ పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలిపారు. డంపింగ్ యార్డు ఏర్పాటును గుమ్మడిదల మండల ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వం తక్షణమే డంపింగ్ యార్డు ఏర్పాటును విరమించుకొని శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా అవసరమైన నివేదికలను అధికారులకు అందజేస్తామని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల రైతు జేఏసీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు కుమార్ గౌడ్, నరసింహారెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, అభిశెట్టి రాజశేఖర్, దోమడుగు బాల్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, ఐలేష్, హుస్సేన్, మంద భాస్కర్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, వాసుదేవ రెడ్డి, జైపాల్ రెడ్డి, సూర్యనారాయణ, ఉదయ్ కుమార్, యాదిరెడ్డి, రైతు జేఏసీ నాయకులు, పరిశ్రమ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# సహకార సంఘంలో రైతులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన

బోధన్ మండలం, 10 ఏప్రిల్, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ మండలానికి చెందిన మినార్ పల్లి గ్రామంలో, సహకార సంఘ భవనంలో గురువారం రైతులకు బ్యాంకింగ్ సౌకర్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు ఎం.రవీందర్ బాబు అధ్యక్షతన రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంకు జనరల్ మేనేజర్ లింబాద్రి, మేనేజర్ లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు బ్యాంక్ రుణాలపై పూర్తి వివరాలు అందించారు. ప్రధానంగా "కర్షక మిత్ర, గోల్డ్ లోన్స్" పథకం పై వివరణ ఇచ్చారు. రైతులకు తక్కువ వడ్డీతో గోల్డ్ లోన్స్, పంట రుణాలు, మరియు వ్యవసాయ సంబంధిత రుణాలు ఎలా పొందవచ్చో వివరించారు. అంతేగాక, బ్యాంక్ డిపాజిట్స్‌పై వడ్డీ రేట్ల గురించి స్పష్టమైన సమాచారం ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా గ్రామీణ రైతులకు ఆర్థిక సేవల ప్రాధాన్యత, ఉపయోగకరతపై స్పష్టత ఏర్పడింది.

## ఆర్టీసిలో ఎస్.ఆర్.బి.ఎస్
# మూసివేతకు పావులు కదువుతున్న యాజమాన్యం

**(సమయం న్యూస్):** ఆర్టీసి ఉద్యోగులకు అతి తక్కువ పెన్షన్ ఉన్నందున రిటైరైన ఉద్యోగుల ప్రయోజనాల కోసం స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ (ఎస్.ఆర్.బి.ఎస్) 01051989 నుంచి ఈ స్కీమ్ ను యాజమాన్యం మరియు ట్రేడ్ యూనియన్లు ద్విపాక్షిక అగ్రిమెంట్ ద్వారా తీసుకు రావటం జరిగిందని ఆర్టీసి జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న, కో చైర్మన్ కె. హనుమంతు ముదిరాజ్, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి. మౌలానా తెలియజేశారు. నాటి నుండి నేటి వరకు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఈ స్కీమ్ ద్వారా మంత్లీ క్యాష్ బెనిఫిట్ అందజేయబడుతోందని అన్నారు. ప్రతి సభ్యుడి నుండి ప్రస్తుతం 250 రూపాయలు సభ్యత్వం రికవరీ చేయబడుతోందని తెలిపారు. ప్రస్తుతం రిటైరైన ఉద్యోగికి 4,020 రూపాయలు మంత్లీ క్యాష్ బెనిఫిట్ గా చెల్లించబడుతోందని వారు అన్నారు. ఈ స్కీమ్ లో 11 మందితో కూడిన బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఉంటారని, కాని ప్రస్తుతం యూనియన్లు లేనందున 6మంది సభ్యులు మాత్రమే నిర్ణయాలు తీసుకోవటం సమంజసం కాదని వారు విమర్శించారు. ఈ స్కీం ను మొదలు పెట్టినప్పుడు ఇంటి రుణాలు, విద్యా రుణాలు, వివాహ రుణాలు, కార్మికులకు అందించేవారని, కాని ప్రస్తుతం యాజమాన్యం వీటికి తిలోదకాలిచ్చిందని వారు మండిపడ్డారు. ఈ పథకంలో చేరిన ఉద్యోగి 30 సంవత్సరాల వరకు నెలసరి చందా చెల్లించాల్సి ఉంటుంది. తరువాత కాలంలో రిటైరైతే సభ్యత్వం చెల్లించనవసరం లేదని, స్కీం బైలా లో ఉన్నప్పటికీ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ లో యూనియన్ సభ్యులు లేకుండా నిర్ణయం తీసుకుని వారి నుండి కూడా సభ్యత్వం వసూలు చేయడం బైలాస్ ను ఉల్లంఘించటమే అని వారు అన్నారు. సంక్షేమ పథకాలు కార్మికులకు ఆర్థిక వెసులుబాటు కలిగిస్తాయని, ఆ పథకాలు కొనసాగించాలే తప్ప మూసివేతలకు చర్యలు తీసుకోకూడదని వారు అన్నారు. ఎస్.ఆర్.బి.ఎస్ ను మూసివేయటానికి యాజమాన్యం పావులు కదుపుతున్నట్లుగా తెలుస్తోందని అటువంటి కార్పొరేట్ కల్చర్ ఆలోచనను మానుకోవాలని వారు సూచించారు. తమకు ఉన్నటువంటి హక్కులను పోగొట్టుకోవటానికి కార్మికులు సిద్ధంగా లేరని, స్కీమ్ ను మూసివేసే పరిస్థితే వస్తే మెరుపు సమ్మె చేయటానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ స్కీమ్ ను కొనసాగించాలనే ఉద్దేశంతో బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ లో యూనియన్లు సభ్యులుగా ఉన్నప్పుడు సభ్యత్వ చందా 200 రూపాయలను 300 రూపాయలకు పెంచి రిటైరైన ఉద్యోగులకు మంత్లీ క్యాష్ బెనిఫిట్ పెంచే విధంగా ఒక తేదీని కూడా చేయించటం జరిగిందని వారు అన్నారు. ఎలాగైనా కొనసాగించాలనే ఉద్దేశంతో రెగ్యులర్ ఉద్యోగులతో పాటుగా కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా సభ్యత్వ చందా రికవరీ చేయాలని బైలాలో మార్పులు చేయడం జరిగిందని వారన్నారు. ఈ స్కీమ్ బైలాటారల్ 'అగ్రిమెంట్ ద్వారా వచ్చినందున స్కీమ్ లో మార్పులు చేర్పులు చేయాలన్నా యూనియన్లతో సంప్రదించాల్సిన అవసరం ఉందని, యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకూడదని వారన్నారు. ఆర్టీసీ యాజమాన్యం ఎస్ ఆర్ బి ఎస్ ను మూసివేత చర్యలకు పాల్పడితే జేఏసి ఆధ్వర్యంలో జరగబోవు ఆందోళన కార్యక్రమాలకు పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు.



# పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం!

*** పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామిరెడ్డి!!**

శివంపేట్ ఏప్రిల్ 10 (సమయం న్యూస్) : శివంపేట్ మండల కేంద్రం లోని ఉసిరికపల్లి గ్రామం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గ్రామస్తులకు సన్న బియ్యం పంపిణీ చేయడం చేశారు. అనంతరం పిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం అని అన్నారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు, శివంపేట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా , ఉసిరికపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్షపతి గౌడ్ సత్య గౌడ్ శేఖర్ గౌడ్, మహేష్‌గౌడ్ , లక్ష్మీనారాయణ, వరాల గణేష్,ఆలీ, భీమ్లా తండా దుర్గ నాయక్ మహేష్, పంచాయతీ కార్యదర్శి సుష్మ, పాంబండ మాజీ సర్పంచ్ శివులు, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గా నాయక్ , నాయకులు, యువకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన

*** నిజామాబాద్ బోధన్ మండలంలో ధాన్యం తడవడం వల్ల రైతులకు నష్టం**

బోధన్ పట్టణం, మండలం, 10 ఏప్రిల్, సమయం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ, మండలంలో మంగళవారం అకాల వర్షం తీవ్ర ప్రభావం చూపింది. పలు గ్రామాల్లో వర్షం అకస్మాత్తుగా కురవడంతో రైతులు ఆరబెట్టిన ధాన్యం తడిసి పాడైపోయే పరిస్థితి ఎదురైంది. కోత పూర్తి చేసి, పొలాల్లో లేదా మడుల్లో ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా కాపాడేందుకు రైతులు పడిన శ్రమ వృథా అయింది. వర్షపు నీటితో ధాన్యం నాణ్యత దెబ్బతిని మార్కెట్‌లో ధరలు పడిపోయే అవకాశం ఉంది. ఈ అకాల వర్షం వల్ల వరి, మక్క, శెనగ వంటి పంటలకు తీవ్ర నష్టం కలిగిందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వం తక్షణ పరిహారం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టం నేపథ్యంలో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు.





# వాహనాలను తీసుకవెళ్ళండి

**పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హన్మకొండ ఏప్రిల్10( సమయం న్యూస్) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ఘటనల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులకు అప్పగించడానికి నిర్ణయించినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను హనుమకొండ భీమారం, సి.ఆర్ పి. ఎఫ్ కేంద్రంలో భద్రపర్చారు. వాటిని పోలీస్ స్టేషన్ల వారిగా గుర్తించి సబంధిత వాహన యజమానులకు నోటీసులు కూడా పంపారు. తగిన ఆధారాలతో వచ్చిన యజమానులకు వాహ నాలను తిరిగి అంద జేయనున్నారు. మరింత సమాచారం కోసం సెల్ నంబర్లు 8712685143, 8712685158, 8712584557 యజమానులు సంప్రదించాలని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నేషనల్ హైవే భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలి

*** హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హన్మకొండ ఎప్రిల్ 10(సమయం న్యూస్) : హనుమకొండ: జిల్లాలో పర కాల నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 163జి భూ సేకరణ ప్రక్రియను నెలాఖరులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల నియోజకవర్గం పరిధిలో నేషనల్ హైవే కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసిల్దార్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పరిధిలో భూ సేకరణ ప్రక్రియ, రైతుల భూములకు పరిహారం చెల్లింపు, తదితర వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం అదనంగా కావాల్సిన 12.38 ఎకరాల భూ సేకరణ ప్రక్రియ, గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే భీమదేవరపల్లి, వేలేరు మండలాలకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణకు కావలసిన బడ్జెట్ అంచనా ప్రతిపాదనలను తయారు చేయాలన్నారు. అదేవిధంగా ఎల్కతుర్తి జంక్షన్ నుండి ముల్కనూర్ వైపు నిర్మిస్తున్న జాతీయ రహదారి పనుల పురోగతి గురించి జాతీయ రహదారుల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వీటన్నింటిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరకాల డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, జాతీయ రహదారుల శాఖ అధికారులు పాల్గొన్నారు.



## గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

* **యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి**

గజ్వేల్,ఏప్రిల్ 10: పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్ లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కూడలిలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పాల్గొని ప్రసంగించారు. పెంచిన గ్యాస్ ధరలతో సామాన్యుడి బ్రతుకు మరింత దుర్భరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు ప్రజలకు మంచి చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, మరి గ్యాస్ ధరలు పెంచడంలో అంతర్యమేమిటని నిలదీశారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు 30 సార్లకు పైగా వాటి ధరలు పెంచగా, పేదల నడ్డి విరచడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు. ముఖ్యంగా కార్పొరేట్ వ్యవస్థ కొమ్ముకాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పేదల జీవితాలను ఆగమ్య గోచరంగా మార్చినట్లు ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతూనే ఉంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, సందీప్ రెడ్డి, కిష్టాగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, కార్యదర్శి రాముల గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజహర్, సాయి కుమార్, నేతలు సమీర్, రమేష్ గౌడ్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, నేత నాగరాజు, బైరం రమేష్.చెప్యాల శేఖర్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.





## మహావీరుడు బోధించిన పంచ సూత్రాలు అనుసరించదగినవి

* **మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

హైదరాబాద్, ఏప్రిల్ 10 (సమయం న్యూస్): భగవాన్ మహావీరుడు బోధించిన పంచ సూత్రాలు అనుసరించదగినవని, మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మహావీర్ జయంతి సందర్భంగా గురువారం జైన్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా భగవాన్ మహావీర్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జైన్ మాతా, గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహావీరుడి బోధనలను అనుసరించి జైన్ సమాజ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహావీర్ హాస్పిటల్ ద్వారా అనేకమంది పేదలకు అతితక్కువ ధరలకు వైద్యం అందిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు. KCR నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వంలో 10 సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలలకే రాష్ట్రంలో పరిస్థితులు మళ్ళీ మొదటికి వచ్చాయని విచారం వ్యక్తం చేశారు. తమకు మరింత మేలు జరుగుతుందనే విశ్వాసం తో ప్రజలు కాంగ్రెస్ ను గెలిపిస్తే ఆశలను వమ్ము చేశారని అన్నారు. జైన్ సమాజ్ భవన్ నిర్మాణం కోసం BRS ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో అద్భుతమైన భవనం నిర్మించాలని అన్నారు. అనంతరం MLA తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జైన్ సమాజ్ అధ్యక్షుడు యోగేష్ జైన్, సుభాష్ జైన్, హిమాన్షు బాప్నా, వినోద్, అశోక్, విమల్ ముత్త, అమిత్ జైన్, మోహన్ లాల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధా తో ఉజ్వల భవిష్యత్తు

* **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి ఏప్రిల్10( సమయం న్యూస్) :** కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతుల మీదుగా హత్నూర అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు కంప్యూటర్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు కృత్తిమ మేధతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. జిల్లాలో కృత్రిమ మేధ AI ఆధారిత విద్యాబోధనను అన్ని పాఠశాలలలో ప్రారంభించాలనే ఉద్దేశంతో జిల్లాలోని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా గల 15 పాఠశాలలను ఎంపిక చేసి వాటిలో AI విస్తరింపజేసే క్రమంలో ప్రత్యేకంగా వారికి కంప్యూటర్లను అందజేయడం జరిగిందన్నారు. ఇదివరకే జిల్లాలో కృత్రిమ మేధ ఆధారిత AI కార్యక్రమాన్ని 33 పాఠశాలల్లో మార్చి 15న ప్రారంభించడం జరిగిందనీ అదేవిధంగా జూనియర్ కళాశాల విభాగంలో అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ హత్నూరకు 10 కంప్యూటర్లు అందజేసి అక్కడ జేఈఈ మెయిన్స్ ఎంసెట్ కోచింగ్ పూర్తి స్థాయిలో నిర్వహించేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మాధురి ,జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

* **శుభ్రపర్చిన ధాన్యం తెచ్చి పూర్తి మద్దతు ధర పొందాలని రైతులకు హితవు**



నిజామాబాద్, ఏప్రిల్ 10 : (సమయం న్యూస్) ఆర్మూర్ మండలం మంథని, జక్రాన్పల్లి మండలం కేశ్ పల్లి గ్రామాలతో పాటు మోర్తాడ్ మండల కేంద్రంలో ఐకెపి మహిళా సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యం తూకంలో ఏమైనా తేడాలు ఉంటున్నాయా అని ప్రశ్నించగా, ఒక్కో బస్తాకు 41.5 కిలోల చొప్పున తూకం జరుపుతున్నారని రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిలువ చేసిన ధాన్యం రాశులను సందర్శించి వాటి నాణ్యతను పరిశీలించారు. గ్రెయిన్ క్యాలిపర్ ద్వారా నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా సన్న ధాన్యం ఉందా లేదా అని కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపారు. మంథని గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న ధాన్యం అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని, సన్న ధాన్యానికి అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇసుక, మట్టి బెడ్డలు, సేంద్రీయ పదార్థాలు, పొట్టు, తాలు గింజలు వంటివి లేకుండా, తేమ 17 శాతానికి మించకుండా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా పూర్తిస్థాయిలో రైతులకు మద్దతు ధర అందడమే కాకుండా, రైస్ మిల్లుల వద్ద కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ హితవు పలికారు. కాగా, కొనుగోలు కేంద్రాల వద్ద మాయిశ్చర్ యంత్రాలు, టార్పాలిన్లు, వెయింగ్ మెషిన్లను సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉంచాలని అన్నారు. అకాల వర్షాలు కురిసేందుకు అవకాశాలు ఉన్నందున రైతుల నుండి వేగవంతంగా ధాన్యం సేకరిస్తూ, వెంటదివెంట నిర్దేశించిన రైస్ మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సన్నాలు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున గత సీజన్ తో పోలిస్తే ఈసారి యాసంగిలో 80 శాతానికి పైగా సన్న రకం ధాన్యం పండించారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కొనుగోళ్లను వేగవంతం చేస్తూ, నిర్దిష్ట గడువుకు ముందే ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల నుండి ఎప్పటికప్పుడు ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. రైతుల నుండి ధాన్యం కొన్న వెంటనే వారికి పూర్తి వివరాలతో కూడిన రసీదును తప్పనిసరిగా అందించాలని, ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను కూడా సంబంధిత రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇంచార్జ్ డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజాగౌడ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.




## సహకార సంఘాల మార్గదర్శకాలకు అనుగుణగా పునర్విభజన చేయండి

* **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాల్ పల్లి ఏప్రిల్ 10 ( సమయం న్యూస్) :** సహకార సంఘ మార్గదర్శకాలు ప్రామాణికంగా సహకార సంఘాల పునర్విభజన చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో సహకార సంఘాలు పునర్విభజనపై రెవెన్యూ, సహకార, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, వరంగల్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం, ఎజిఎంలతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘం మార్గదర్శకాల. మేరకు 10 అంశాలను పరిగణనలోకి తీసుకుని 10 నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. సహకార సంఘాలు ఏర్పాటు ద్వారా అన్ని గ్రామాల రైతులకు ప్రయోజనం కలగాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలు సుదూరం ఉన్నందున ప్రజలకు సేవలు అందించడానికి ఇబ్బందులు వస్తున్నాయని, అట్టి ఇబ్బందులు గమనంలోకి తీసుకుని నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నూతన సంఘాలు ఏర్పాటులో మూడు సంవత్సరాలు పాటు జరిగిన వ్యాపార లావాదేవీలు, ఆడిట్ నివేదికతో పాటు 9 అంశాలను తు.చ. తప్పక పరిగణలోకి తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ సూచించారు. సహకార సంఘాలు ఏర్పాటు ద్వారా రైతులకు ఇన్ పుట్ సబ్సిడీలు అందించి రైతుల ఆర్థికాభివృద్ధికి సహకారాన్ని అందించేందుకు బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు అవశ్యత అవసరమని ఆయన తెలిపారు.

## సమాజానికి వ్యవసాయం ఎంతోకీలకం

* **సింగూరు ను టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం**
* **జోగిపేట్ డివిజన్ ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారంలో మంత్రి రాజనర్సింహ**

సంగారెడ్డి ఏప్రిల్10( సమయం న్యూస్): జోగిపేట డివిజన్ ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకారానికి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆత్మ కమిటీ చైర్మన్ తిమ్మారెడ్డి గారి మల్లారెడ్డి, ఆత్మ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆత్మ కమిటీ చైర్మన్, సభ్యులను పుల మాలలు వేసి, శాలువాతో సత్కరించరూ. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయం సమాజానికి కీలకం అన్నారు. రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యవసాయం దండగా కాదు పండగ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లో సింగూరు ప్రాజెక్ట్ నిర్మించి సంగరెడ్డి జిల్లా ను శ్యాస్య శామలం చేశామన్నారు. సింగూరు కాలువలు కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని వాటిని 170కోట్లతో శాశ్విత పనులు చేసి పూర్తి చేస్తామన్నారు. నియోజక వర్గాల్లో ఎక్కడ అవసరం ఉందో అక్కడ పిహెచ్ సి,అంబులెన్స్,పోలీస్ స్టేషన్, కేజీవిబి,అందొల్ కు నర్సింగ్ కాలేజ్,ట్రామా సెంటర్,30పడకల హాస్పిటల్ తీసుకొస్తామన్నారు. సింగూరు ను ఆహ్లాదంగా టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం అన్నారు. ఆత్మ కమిటీలు వ్యవసాయం లో సాంకేతిక పద్ధతులు అనుసరించాలని ,నూతన వ్యవసాయ అవలంబిస్తున్న ప్రదేశాలు రైతులు సందర్శించి ,అమలు చేయాలన్నారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆత్మ కమిటీ పూర్తి చేస్తామన్నారు. ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ ఏది రైతు ప్రభుత్వం అని , రైతులకు ఏక కాలంలో రుణ మాఫీ చేసిన ప్రభుత్వం అని అన్నారు. అనంతరం జోగినాథ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో పాండు, వ్యవసాయ అధికారి రమాదేవి, శివ ప్రసాద్,మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మోర్తాడ్ కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్, ఏప్రిల్ 10 (సమయం న్యూస్):** మోర్తాడ్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడిగుడ్లు, నిర్ణీత రోజులలో మాంసాహారం అందిస్తున్నారా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎంపీడీఓ తిరుమల, తహశీల్దార్ కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.స్వప్న తదితరులు ఉన్నారు.



## తెలంగాణ పర్యాటక రంగంలో
# పెట్టుబడులు పెట్టండి

* **పీపీపీ విధానంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం**
* **ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని భరోసా**
* **దక్షిణాసియా 20వ హోటల్స్ ఇన్వెస్ట్మెంట్ కాన్ఫరెన్స్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు**
* **హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక భేటీ**

**సమయం న్యూస్, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పర్యాటక విధానంతో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ముంబయి పోవై లేక్ లో జరిగిన దక్షిణాసియా 20వ హోటల్స్ ఇన్వెస్ట్మెంట్ కాన్ఫరెన్స్ లో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో మంత్రి జూపల్లి ప్రత్యేకంగా సమావేశమై తెలంగాణ ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ (పీపీపీ) విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా తెలంగాణను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, హెరిటేజ్, మెడికల్, వెల్ నెస్ టూరిజంను అభివృద్ధి చేసేలా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించామని వివరించారు. రాష్ట్రంలో 2030 నాటికి రూ. 15 వేల కోట్ల పెట్టుబడుల సమీకరణ, 3 లక్షల ఉద్యోగాల కల్పన, రెట్టింపు వృద్ధి, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య ఆధారంగా తెలంగాణను దేశంలో మొదటి ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలనే ఆశయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు.

## జిహెచ్ఎంసీ శేర్లింగంపల్లి జోన్ పరిధిలో
# అధికారులే అండగా అక్రమ నిర్మాణాలు

**సమయం న్యూస్, శేరిలింగంపల్లి:** జిహెచ్ఎం శేర్లింగంపల్లి జోన్ పరిధిలో అధికారులే అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారు. అనుమతులు లేని నిర్మాణాలను ప్రోత్సహిస్తూ భవన నిర్మాణ దారుల నుండి అందిన కాడికి దోచుకుంటున్నారు. ఫ్లోర్ కు ఒక రేటు చొప్పున డిసైడ్ చేసి మరి డబ్బులు వసూలు చేస్తున్నారు. శేర్లింగంపల్లి లోన్ పరిధిలో నిగచ్చిబౌలి ప్రాంతంలో ఇలాంటి అక్రమ నిర్మాణాలు కోకోల్లలుగా ఉన్నాయి. ఐటి జోన్,అత్యంత రద్దీతో కూడుకున్న ప్రాంతం కావడంతో ఇక్కడ నివాసాలు ఖరీదుతో కూడుకున్నవి. దీనిని దృష్టిలో పెట్టుకొని భవన నిర్మాణదారులు తమకు ఉన్న స్థలంలో అనుమతులకు మించి అదనపు అంతస్తులను నిర్మించి సొమ్ము చేసుకోవాలని చూడడం బల్దియా అధికారులకు కాసులు కురిపిస్తుంది. ఇక్కడ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఒక్కో ఫ్లోర్ కు 2 లక్షల రూపాయలను వసూలు చేస్తున్నారు. రాయదుర్గంలోని సర్వే నంబర్ 66 లో 100 గజాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు ఫ్లోర్లను నిర్మించారు. ముందే అక్రమ నిర్మాణం వాటిలో ఎలాంటి ఫైట్ సేఫ్టీ నిబంధనలు ఉండవు. ప్రమాదాలు సంభవిస్తే ప్రత్యామ్నాయాలు కూడా ఇందులో లేవు. అలాగే ఇదే సర్వే నంబర్ లో ఏడవ అంతస్తు ను ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు. పక్కవాళ్లు నిర్మిస్తున్నారు కదా నాకేం అవుతుందిలే అనుకున్నారేమో పక్కనే ఇంకో భవనాన్ని 300 గజాల్లో నిర్మిస్తూ,







ఇందులో 5, 6 ఫ్లోర్లు అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు. వీటి గురించి అధికారులకు తెలిసినప్పటికీ నిమ్మకునీరెత్తకుంట ఉన్నారు. పేదవాడు ఫుట్ పాత్ పై బతుకుతెరువు కోసం చిన్న డబ్బా పెట్టుకుంటేనే బుల్డోజర్ తో కొట్టిపడేసే జిహెచ్ఎంసి అధికారులు, వీటిపై మాత్రం ఎలాంటి చలనం లేకుండా ఉన్నారు. శేర్లింగంపల్లి సర్కిల్ ఎసిపి గా ఉన్న అధికారి పై గతంలో ఆయన పని చేసిన ఉప్పల్ సర్కిల్లో ఇలాంటి అక్రమ నిర్మాణాల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్టు జిహెచ్ఎంసి కార్యాలయం లోనే అందరి ముందు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆరోపణలు చేయడం జరిగింది. తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొన్న ఏసిపికి శేర్లింగంపల్లి సర్కిల్లో పోస్టింగ్ రావడం పట్ల కూడా బల్దియా వర్గాల్లోనే చేర్చ జరిగింది. కాసుల కురిపించే ప్రాంతం కావడంతో దీపమునప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి అనే చందంగా పై స్థాయి నుండి కింది వరకు అందరూ వసూళ్లకు పాల్పడుతున్నారు. చైన్ మెన్ లను రంగంలోకి దింపి ఎసిపి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇది ఇలా ఉంటే శేర్లింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పోస్ట్ ను జూబ్లీహిల్స్ డీసీగా ఉన్న అధికారి లాబియింగ్ తో దక్కించుకోవడం పట్ల కూడా బల్దియా వర్గాల్లో తీవ్రమైన చర్చ జరుగుతుంది. ఎందుకంటే గతంలో సాధారణ బదిలీలలో భాగంగా ఆ అధికారిని సి డి ఎం ఏ కు బదిలీ చేయగా ఏదో విధంగా తన బదిలీ ఆపించి అక్కడే పోస్టింగ్ ఇప్పించుకున్నారు. శేర్లింగంపల్లి డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన అధికారి రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆ పోస్ట్ పై ముందే కర్చీప్ వేసేశారు. గతంలో ఆ అధికారి బదిలీ ఆపించిన వారు... తమకు తెలియకుండా ఆ అధికారి శేర్లింగంపల్లి సర్కిల్ డిసీగా పోస్టు తెచ్చుకోవడం పట్ల కూడా వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత ఖరీదైన ప్రాంతం కావడంతో శేర్లింగంపల్లి సర్కిల్ పై అందరి నజరే ఉంటుంది. ఇప్పటికే టౌన్ ప్లానింగ్ విభాగం విమర్శలను ఎదుర్కొంటుంది. ఈ సర్కిల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే కొంతవరకైన విమర్శల పాలు కాకుండా ఉండవచ్చు.

## పోసానికిపై మరోకేసు..
## విచారణ అధికారిపై హైకోర్టు ఆగ్రహం



(సమయం న్యూస్), అమరావతి : మహాశివరాత్రి రోజున అరెస్టు అయి నెల రోజుల తరువాత బెయిల్‌పై విడుదలైన సినీ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళీ పై తాజా మరో కేసు నమోదైంది. టీవీ5 ఛానల్ చైర్మన్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పై సోషల్ మీడియాలో పోస్టు పెట్టారన్న కారణంతో సూళ్లూరుపేట లో కేసు నమోదైంది. కాగా, పోలీసులు నమోదు చేసిన తాజా కేసును రద్దు చేయాలంటూ పోసాని హైకోర్టు ను ఆశ్రయించారు. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ నిర్వహించిన న్యాయస్థానం.. కీలక ఆదేశాలు జారీ చేసింది. సూళ్లూరుపేట కేసులో తదుపరి చర్యలను తాత్కాలికంగా నిలిపివేస్తూ ఏపీ హైకోర్టు స్టే ఇచ్చింది. అంతేకాక, ఈ కేసులో విచారణ అధికారి గా వ్యవహరిస్తున్న మురళీకృష్ణ పై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించారని పేర్కొంటూ, ఆయన తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేసింది. 111 సెక్షన్, మహిళను అసభ్యంగా చిత్రీకరించారని సెక్షన్లు ఈ కేసులో ఎలా వర్తిస్తాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు నిర్ణయంతో పోసానికి తాత్కాలిక ఉపశమనం లభించినట్లైంది.

# జిల్లా కేంద్ర ఆసుపత్రిలో లాక్టేషన్ మేనేజ్మెంట్

* **మదర్ మిల్క్ బ్యాంకు లను ప్రారంభం.**

మహబూబ్ నగర్ ఏప్రిల్ 10 (సమయం న్యూస్) : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో సుశేణ హెల్త్ ఫౌండేషన్ వారి సహకారంతో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ధాత్రి సమగ్ర లాక్టేషన్ మేనేజ్మెంట్ సెంటర్, మదర్ మిల్క్ బ్యాంక్ లను మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డి.కె.అరుణ, శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డికె అరుణ మాట్లాడుతూ భారతదేశంలో ప్రీ మెచ్యూర్ మరియు లో బర్త్ Weight ద్వారా 40% పిల్లలు పుట్టడం జరుగుతుంది ఎటువంటి వారికి ఈ మిల్క్ బ్యాంక్ వరదాయకమని పేర్కొన్నారు. తల్లిపాల సేకరణ చేయడానికి మహబూబ్ నగర్ చుట్టుపక్కల వెళ్లడానికి కావలసిన అంబులెన్స్ ను ఎంపీ ఫండ్స్ ద్వారా ఇస్తానని తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో హైదరాబాద్ తర్వాత ఈ మిల్క్ బ్యాంక్ సెంటర్ ఉన్న మొదటి ఆసుపత్రి మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి అని పేర్కొన్నారు.



* ఈ కార్యక్రమం నిర్వహించిన సుశేణ నేషన్ వారిని అభినందించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా విస్తరింపజేయాలని కోరారు.
* జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం మన జిల్లాకు రావడం గొప్ప విషయం దీన్ని ఎలాంటి నిర్వహణ లోపం లేకుండా విజయవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. అవసరం ఉన్న ప్రతి పిల్లాడికి ఈ తల్లిపాలు అందించే విధంగా చూడాలని పేర్కొన్నారు.
* ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ తల్లిపాలు అందుబాటులో లేని పుట్టిన పిల్లలకు ఈ మిల్క్ బ్యాంక్ ద్వారా తల్లిపాలు అందించవచ్చని దీని ద్వారా నియోనాటల్/ఇన్ఫాంట్ మృతి రేటు తగ్గించవచ్చని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో DMHO డా.కృష్ణ, పీరియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ సురేష్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలత, RMOs డాక్టర్ జరీనా, డాక్టర్ దుర్గా, డాక్టర్ శిరీష, CHO రాములు యూనిసెఫ్ చీఫ్ ఫీల్డ్ ఆఫీసర్ డా. జలాలం గారు, పెగ సిస్టమ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దీపక్ విశ్వేశ్వర్ గారు, CSR member ధరణికోట సుయోధన సుశేణ హెల్త్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస్ గారు, సీనియర్ పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ క్రలేటి గారు, సుశేణ హెల్త్ ఫౌండేషన్ డైరెక్టర్ ఉదయ శంకర్ రాజు, స్టేట్ మదర్ మిల్క్ బ్యాంక్ ప్రోగ్రాం ఆఫీసర్ L. రమేష్ మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.





## మాతృ మరణాలు జరగకుండా
# గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

* **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

హైదరాబాద్ (ఏప్రిల్ 10 ( సమయం న్యూస్) : జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గర్భిణీలకు తగు సూచనలు, సలహాలు, చికిత్స అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్య ఆరోగ్యశాఖ వైద్యులను, సిబ్బంది కి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అయన పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గర్భిణీ స్త్రీల ( జనన పూర్వ సంరక్షణ) సేవలు మెరుగుపరచాలని, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ఏఎన్ఎంలో ఆశా వర్కర్లు ఫాలో అప్ చేయాలన్నారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి వారి వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మాతృ మరణాలపై సమీక్షించారు. జిల్లాలో జరిగిన మాతృ మరణాలలో ఆరు మాతృ మరణాలపై సమీక్షించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు, సిబ్బంది గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరైన సమయంలో చికిత్సలు అందించి ఇకముందు మాతృమరణాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు సకాలంలో వ్యాక్సినేషన్ కూడా నిర్వహించాలని కోరారు. ఏఎన్ఎం, ఆశా గృహ సందర్శన చేసి గర్భిణీ స్త్రీల నమోదు సకాలంలో చేసి వారికి వ్యాక్సినేషన్, మరియు మాత్రలు, చికిత్సలు అందించాలని ఆదేశించారు. హై రిస్క్ కేసులను సకాలంలో గుర్తించి గర్భిణి సమయంలో మరియు కాన్పు సమయంలో ఇబ్బంది కలగకుండా తల్లి బిడ్డ క్షేమంగా ఉండేటట్టు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అవసరమైతే కాన్పు కోసం రిఫరల్ ఆసుపత్రికి పంపాలని సూచించారు. గర్భవతుల మొబైల్ నెంబర్లు యూపీహెచ్ సి, ఏఎన్ఎం,ఆశా దగ్గర ఉంచుకొని గృహసందర్శన, మరియు ఫోన్ ద్వారా కూడా గర్భవతుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని తగు సూచనలు, సలహాలు , చికిత్స అందించాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి , మాట్లాడుతూ జిల్లాలో యూపీహెచ్ సి, బీడీకే ద్వారా గర్భవతులకు అందిస్తున్న ప్రసవానికి ముందు, ప్రసవానంతర సేవలు గురించి వివరించారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయమాలిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సూచేత,గాంధీ మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యవతి, ఎస్ పి హెచ్ ఓ లు, మెడికల్ ఆఫీసర్స్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాహీ మళ్లీ వచ్చేశాడు..
# చెన్నై దశ మారుస్తాడా..?

ఇండియన్ అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఈ ఐపీఎల్‌లో అడుగుపెట్టిన మహేంద్ర సింగ్ ధోనీ ఆ జట్టుకు కెప్టెన్ అయ్యాడు. రుతురాజ్ గైక్వాడ్ గాయపడి పూర్తిగా టోర్నీ నుంచి వైదొలగిన నేపథ్యంలో మరోసారి మాహీ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకోవాల్సి వచ్చింది. అది కూడా జట్టు చాలా కష్టాల్లో ఉన్న సమయంలో ఈ మార్పు జరిగింది. ఆడిన ఐదు మ్యాచుల్లో నాలుగింట పరాజయం పాలై తీవ్ర ఒత్తిడిలో ఉంది జట్టు. ఐపీఎల్ చరిత్రలో ఐదు టైటిల్స్ గెలుచుకున్న జట్టుకు ఇలాంటి పరిస్థితా అనే విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి. దీంతో టీమ్‌ను తిరిగి విన్నింగ్ ట్రాక్ ఎక్కించే పనిని ధోనీ అర్జెంట్‌గా భుజానికెత్తుకోవాలి.



**60 శాతం విజయాలు**

చెన్నై జట్టుకు నాయకుడిగా ట్రాక్ రికార్డు గురించి చెప్పాలంటే.. అతని విజయాల శాతం 60.42 అనే మాట ప్రస్తావించాల్సిందే. మాహీ కెప్టెన్సీలో 235 మ్యాచ్‌లు ఆడిన సీఎస్కే.. 142 మ్యాచుల్లో గెలుపొందింది. ఇక ధోనీ గైర్హాజరీలో నాయకత్వం వహించిన సురేశ్ రైనా (33 శాతం విజయాలు) నిరాశపరిచాడు. ధోనీ నుంచి కెప్టెన్సీ అందుకున్న రవీంద్ర జడేజా (25 శాతం), రుతురాజ్ గైక్వాడ్ (42 శాతం) నుంచి తీసికట్టు ప్రదర్శనే వచ్చింది. ఈ గణాంకాలు చాలు ధోనీ నాయకత్వంలో చెన్నై ఎలా ఆడిందో, ఎలా గెలిచిందో చెప్పడానికి. ఇక జట్టుకు మొత్తంగా ఐదు టైటిల్స్ తెచ్చిపెట్టాడనే విషయం ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు.

**ట్రాక్ మార్చాలి**

ఇక ప్రస్తుతానికి వస్తే.. ధోనీ తిరిగి నాయకుడు అవ్వడం జట్టుకు పూర్వపు ఉత్సాహాన్ని ఇస్తుంది. అయితే విజయాల కోసం ధోనీ ఎలాంటి వ్యూహాలు రచిస్తాడనేదే ఆసక్తికరం. జట్టులో నాణ్యమైన ప్లేయర్లు ఉన్నా.. అందరూ కలసికట్టుగా విజయం దిశగా జట్టును తీసుకెళ్లడం లేదనే అపవాదు ఉంది. నేటితరం టీ20 క్రికెట్‌కి అవసరమైన దూకుడు జట్టులో లోపిస్తోందనే విమర్శలూ ఉన్నాయి. ఎవరో ఒక ప్లేయర్ అర్ధ సెంచరీ కొడుతున్నా.. స్ట్రయిక్ రేటు విషయంలో నిరాశపరుస్తున్నారు. వీటి విషయంలో ధోనీ మార్పు తీసుకొస్తే జట్టు తిరిగి విజయాల వైపు పయనిస్తుంది.

# నేను ఎప్పుడూ ధోనీ ఫ్యాన్‌నే
## : అంబటి రాయుడు



టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఎంఎస్ ధోనిని ప్రశంసిస్తూ చేసిన వ్యాఖ్యలపై పలు విమర్శలు వచ్చాయి. వాటిని అతడు ఖండించాడు. తాను ఎప్పటికీ ధోనీకి అభిమాని అని స్పష్టం చేశాడు. మంగళవారం ముల్లాన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో మ్యాచ్‌కు ముందు హిందీ కామెంట్రీలో రాయుడు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ధోనీని చేతిలో కత్తి పట్టుకున్న యుద్ధ వీరుడితో పోల్చిన తర్వాత కొంతమంది అభిమానులు అతని వ్యాఖ్యలు కాస్త అతిగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాగా రాయుడు ఆ విమర్శలకు సమాధానం ఇచ్చాడు. మ్యాచ్‌లో భాగంగా ధోనీ బ్యాటుతో క్రీజులోకి వస్తున్నప్పుడు... 'ఐసా లగ్‌రహా హై తల్వార్ లేఖర్ ఆ రహేహై ధోనీ. బిల్‌కుల్ చలేగా తల్వార్ ఆజ్.. ధోనీ తల్వార్ చలేగా..' (ధోనీ ఖడ్గాన్ని పట్టుకుని వస్తున్నట్లు ఉంది. ఆ ఖడ్గం కచ్చితంగా ఫలితం సాధిస్తుంది. ధోనీ ఖడ్గం కచ్చితంగా విజయం సాధిస్తుంది) అని అంబటి రాయుడు, నవజ్యోత్ సింగ్ సిద్ధూతో మైక్ పంచుకుంటూ ఈ వ్యాఖ్యలు చేశాడు.

# మార్క్ శంకర్ ఇంటికొచ్చేశాడు
## : చిరంజీవి



ఆస్పత్రిలో చికిత్స అనంతరం మార్క్ శంకర్ ఇంటికి చేరుకున్నాడని చిరంజీవి తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ''మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేశాడు. అయితే ఇంకా కోలుకోవాలి. మా కులదైవమైన ఆంజనేయ స్వామి దయతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంగా ఉంటాడు. ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో మార్క్ శంకర్ కోలుకోవాలని పలువురు ప్రార్థనలు చేస్తున్నారు, ఆశీస్సులు అందచేస్తున్నారు. నా తరపున, తమ్ముడు కల్యాణ్ తరపున అందరికీ ధన్యవాదాలు'' అని పేర్కొన్నారు. సింగ పూర్‌లోని ఓ భవనంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పవన్ కల్యాణ్ తనయుడు శంకర్‌కు గాయాలైన సంగతి తెలిసిందే.



# పూరి జగన్నాథ్ చిత్రంలో నటి టబు..
## టీమ్ పోస్ట్

హైదరాబాద్: విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. ఇటీవల అధికారిక ప్రకటన వెలువడింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికర అప్‌డేట్‌ను చిత్రబృందం సినీ ప్రియులతో పంచుకుంది. ప్రముఖ నటి టబు ఇందులో భాగమయ్యారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం తాజాగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. టీమ్ ఆమెకు స్వాగతం చెప్పింది. ఇందులో ఆమె పాత్ర కీలకంగా ఉండ నుందని తెలిపింది. దర్శకుడిగా విజయాన్ని అందుకునేందుకు గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు పూరి జగన్నాథ్. ఇటీవల ఆయన తెరకెక్కించిన 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాయి. 'లైగర్' ఎఫెక్ట్ వల్ల విజయ్ దేవరకొండతో మొదలుపెట్టిన 'జనగణమన' ఆది లోనే ఆగిపోయింది. దీంతో హిట్ అందుకోవడమే లక్ష్యంగా విజయ్ సేతుపతితో కొత్త ప్రాజెక్ట్ ప్రకటించారు పూరి జగన్నాథ్. ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ సినిమాను ప్రకటించారు.






# రవితేజ కూతురు ఎంట్రీ

సినీ నేపథ్యం లేకుండా వచ్చి టాలీవుడ్‌లో స్టార్ హీరో అయ్యాడు రవితేజ. ఈ మాస్ మహారాజ్ కు ఒక కొడుకు, ఒక కూతురు... కాగా కొడుకు మహాధన్ ఇప్పటికే రాజా ది గ్రేట్ మూవీలో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేశాడు. ప్రస్తుతం ఓ దర్శకుడి దగ్గర అసిస్టెంట్‌గా చేస్తున్నట్లు సమాచారం. ఇక రవితేజ కూతురు మోక్షద విషయానికొస్తే... ఆమె నిర్మాణ బాధ్యతలు నేర్చుకుంటుందోని ఇండస్ట్రీలో వినిపిస్తోన్న మాట. సితార ఎంటర్ టైన్‌మెంట్స్... వినోద్ అనంతోజు దర్శకత్వంలో ఆనంద్ దేవరకొండ హీరోగా ఒక సినిమాకు ప్లాన్ చేస్తోంది. యాక్షన్ థ్రిల్లర్ గా రానున్న ఈ ప్రాజెక్టు టైటిల్ ఇంకా ఖరారు కాలేదు. అయితే ఈ సినిమా ద్వారా మోక్షద హీరోయిన్‌గా లేదా డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తారనే ప్రచారం కూడా జరిగింది. కానీ ఆమె ఈ సినిమాకు ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తోందట.

# నెట్‌ఫ్లిక్స్‌లో ఛావా

ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన సినిమా ఛావా. ఈ సినిమాలో విక్కీ కౌశల్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించారు. ఇటీవల విడుదలై భారీ విజయాన్ని సొంతం చేసుకుంది ఛావా. ఇప్పుడీ సినిమా డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా రేపటి నుంచి అందుబాటులో ఉండనుంది. ఈవిషయాన్ని తెలుపుతూ నెట్‌ఫ్లిక్స్ ఓ పోస్టర్ విడుదల చేసింది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్ ఆయన భార్య యేసుబాయి భోంస్లే పాత్రలో రష్మిక జీవించేశారు. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకుందీ చిత్రం. ఇప్పుడు ఓటీటీలోనూ రికార్డు సృష్టించడం ఖాయమనే టాక్ ఉంది.



# సినిమాలు చేయలేదన్నారు

యూట్యూబర్‌గా కెరీర్ మొదలుపెట్టి అగ్రహీరోల ప్రశంసలు అందుకుంటోంది నటి వైష్ణవి చైతన్య. అల వైకుంఠపురములో సినిమాతో తొలసారి సినీరంగంలోకి అడుగు పెట్టిందీ భామ. ఆ తర్వాత రంగ్ దే, టక్ జగదీష్, వరుడు కావలెను సినిమాల్లో పలు పాత్రల్లో కనిపించినప్పటికీ బేబీ సినిమాలో ప్రధాన పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా 'జాక్'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా ఈవెంట్ లో నటికి సంబంధించిన ఓ మ్యాష్‌అప్ వీడియోను ప్రదర్శించారు. ఇండస్ట్రీలో ఆమె ఎదుర్కొన్న ఇబ్బందుల నుంచి పెద్ద హీరోల ప్రశంసల వరకు అన్నీ ఆ వీడియోలో చూపించారు. అయితే ఆ వీడియో చూసిన వైష్ణవీ చైనత్య ఎమోషనల్ అయింది. పాత రోజులను గుర్తు చేసుకుంది. యూట్యూబర్ కదా సినిమాల్లో చేయలేదని కొన్ని సినిమాల్లో తనను తొలగించినట్లు చెప్పింది. ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న తర్వాత ఈ స్థాయికి వచ్చినట్లు వెల్లడించింది.



Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.